# దేశసేవకు యువత ముందుండాలి



విజయ్‌దివస్ వేడుకల్లో ఎస్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకులు

**కదిరిటౌన్, జులై 26(ప్రభన్యూస్):** జాతీయ భావాలు అలవరుచుకొని దేశసేవ చేయడానికి యువత ముందుం డాలని ఎస్టీఎస్ఎస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ స్మీత పేర్కొన్నారు. శుక్రవారం కళాశాలలో విజయ్‌దివాస్ వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపల్ విద్యార్థులను ద్దేశించి మాట్లాడుతూ కార్గిల్‌విజయ్ దివాస్‌ను 1999 జులై 26న కార్గిల్ యుద్దంలో భారత్ సైనికులు పాక్‌పై సాధించిన విజయానికి గుర్తుగా జులై 26ను విజయ్‌దివాస్‌గా దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహించుకొంటున్నామన్నారు. ఈ యుద్దం 73రోజులు కొనసాగిందని అందులో భారత్ సైనికులు 527మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఎస్ఎస్ఎస్ పీఓ డాక్టర్ రాజ్‌మహమ్మద్ తెలిపారు. కార్యక్ర మంలో ఆధ్యాపకులు శ్రీదేవి, చిట్టెమ్మ, నరేష్‌రెడ్డి, సుందర్‌మోహన్‌రెడ్డి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

